నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం 29 జనవరి 2024


# కన్నుల పండుగగా... రంగనాథుడి.. కళ్యాణం

**అలయాల అభివృద్ధికి కృషి చేస్తా** : రాష్ట్ర వైద్యా ఆరోగ్య మంత్రి దామోదర్...



అందోల్ మేజర్ న్యూస్ : రంగనాథ స్వామి ఆలయంలో కనుల పండుగగా కళ్యాణం నిర్వహించారు. ఆదివారం అందోలు ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాథ దేవాలయంలో శ్రీగోదారంగనాథ స్వామి కల్యాణోత్సవానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. అలయ కమిటీ సభ్యులు, పండితులు ఆయనను పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. మున్సిపల్ కౌన్సిలర్లు ఆకుల చిట్టిబాబురాధిక, హరికృష్ణాఎష్ణాగౌడ్‌కల్పన, వ్యాపారి ఉపలంచ శ్రీకర్ దంపతులు వేద పండితుల మంత్రోచ్ఛరణలతో కల్యాణాన్ని జరిపించారు. అనంతరం స్వామి వారికి సంబంధించిన 5 టెంకాయలను వేలంపాట నిర్వహించగా,

వివరాలు 2లో



# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారి చేరికలు

**నాగులపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెసులో చేరికలు**





తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలంలోని వట్టురు, సర్పంచ్ వార్డు నెంబర్లు నాగులపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భగవాన్ రెడ్డి తో పాటు బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్ధిరాంరెడ్డి వార్డ్ నెంబర్ల నాయకులు బి అర్ ఎస్ కార్య కర్తలు భారీ మొత్తంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో చేరినారు. కార్యకర్తలకు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కాంగ్రెస్ కండువాను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భారీ స్థాయిలో నాయకులు కాంగ్రెస్లో చేరారు, సమావేశంలో మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, నాయకులు నేత మహేందర్ రెడ్డి, ఘనపూర్ ఉపసర్పంచ్ ఆకుల రవి, సర్గల నరసింహులు, బిసి సెల్ సత్యనారాయణ, కృష్ణారెడ్డి, యువ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, జింక మల్లేష్, శశిభూషణ్ రెడ్డి, మన్నె రవి, శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతిరెడ్డి, చాకలి యాదగిరి, శేఖర్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు 2లో

# క్రీడలు జీవితంలో భాగం కావాలి

**ముత్తంగిలో ఘనంగా ప్రారంభమైన సంగారెడ్డి జిల్లా సీనియర్ పురుషుల కబడ్డీ రెసిడెన్షియల్ కోచింగ్ క్యాంప్.**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





వివరాలు 5లో

# గద్దర్ స్మృతివనాన్ని ఏర్పాటు చేయాలి

- ప్రభుత్వం ఇచ్చిన మాట మీద నిలబడాలి
- గద్దర్ పేరును మెదక్ జిల్లాకు పెట్టాలని డిమాండ్
- నిరసన సభలో వక్తలు ప్రొఫెసర్ కంచ ఐలయ్య, తెలంగాణ సీనియర్ ఉద్యమకారులు గాదె ఇన్నయ్య, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి
- కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆమరణ దీక్షను విరమింపజేసిన కమీషనర్

రామచంద్రపురం: మేజర్ న్యూస్ తెల్లాపూర్ లో ప్రజాయుద్ధనౌక గద్దర్ స్మృతి వనాన్ని ర్పాటు చేయాలని ఆదివారం నిరసన సభలో వక్తలు డిమాండ్ చేశారు. తెల్లాపూర్ లో ఏర్పాటు చేసిన విగ్రహానికి అనుమతులు లేవని అధికారులు అడ్డుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెల్లాపూర్ లో గడిచిన రెండు రోజులగా తెల్లాపూర్ స్వాతంత్ర కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆమరణ దీక్షకు దిగారు. దీంతో ఇక్కడ దీక్షా శిబిరం ఏర్పాటు చేశారు. ఈ దీక్షకు మద్ధతుగా వివిధ ప్రాంతాలు, వివిధ యూనివర్సిటీలకు చెందిన మేధావులు, విద్యార్థి సంఘ నాయకులు, ప్రజా సంఘాలు పెద్ధమొత్తంలో తరలివచ్చారు. ఈ నిరసన ముగింపు సభకు డా.బాలబోయిన సుదర్శన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కంచ ఐలయ్య మాట్లాడుతూ... తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ అయితే, తెచ్చింది గద్దరే అన్నారు. ఆయన పాట లేకుంటే తెలంగాణ వచ్చేదే కాదు. అలాంటి ట్రెండ్ సెట్టర్ ను గౌరవించుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ మీదున్నదని అన్నారు. విగ్రహానికి అనుమతి లేదని అధికారులు కౌన్సిలర్ కొల్లూరి భరత్ మీద కేసులు పెట్టడం అమానుషం అన్నారు. ఇట్లా ప్రవర్తిస్తే ఈ ఉద్యమం ఊరూరికి విస్తరిస్తుందని గమనించాలని తెలిపారు. గద్దర్ పేరు మీద ఇక్కడ స్మృతివనాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీక్షకు



సంఘీభావంగా విచ్చేసిన తెలంగాణ సీనియర్ ఉద్యమకారులు గాదె ఇన్నయ్య మాట్లాడుతూ.. తెలంగాణ అమరుల త్యాగాలు లేకుండా తెలంగాణ రాలేదని చెప్పారు. అలాంటి అమరుల్లో ముఖ్యులు గద్దర్ అని అన్నారు. ఆయన విగ్రహాన్ని తాము ఏర్పాటు చేసుకుంటామని ముందుకు వచ్చినందుకు తెల్లాపూర్ ప్రజలకు నా అభినందనలు అని తెలిపారు.

వివరాలు 2లో

సూర్య

సోమవారం 29 జనవరి 2024

# కన్నుల పండుగగా... రంగనాథుడి.. కళ్యాణం

**మొదటిపేజీ తరువాయి...**

ఒక టెంకాయను రూ.10116లకు మంత్రి దక్కించుకున్నారు. శ్రీ రంగనాథ స్వామి జాతర రథం కోసం రూ.15 లక్షలను విరాళంగా ప్రకటించి, రూ.2 లక్షలను అప్పటికప్పుడు ఆలయ కమిటీ సభ్యులకు మంత్రి అందజేశారు. అంతేకాకుండా అలయానికి సంబంధించి అభివృాఎద్ధి పనుల కోసం తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో మంత్రిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో , ఆర్డీవో పాండు, తహశీల్దార్ అంటోని, కమిషనర్ తిరుపతయ్య, డీఎస్పీ రమేష్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి, మాజీ జడ్పీటీసీ సునితారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు ఎస్.సురేందర్గౌడ్, రంగ సురేష్, పి.రేఖా ప్రవీణ్, డి.శంకర్, నాగరాజ్(నాని), దుర్గేష్, చందర్, కార్పొరేటర్ వుప్పనాగేష్ యాదవ్, జడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్, మాజీ సర్పంచ్ ఎస్.కృాఎష్ణారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ డీబీ.నాగభూషణం, సీడీసీ మాజీ డైరెక్టర్ జగన్మోహన్రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రాములు, మాజీ కౌన్సిలర్ తోట్లమమత రామకృాఎష్ణ, మాజీ ఎంపీటీసీలు డీజీ.వెంకటేశం, బాలయ్యతో నాయకులు శ్రీనివాస్, గుర్రపు కృాఎష్ణ, రవి, రాములు, మధు, రాజశేఖర్, చోటుఖాన్, గోహేర్ అలీ, శివకుమార్, గుమాస్తా సంఘం అధ్యక్షుడు శంకరయ్య, ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్ తోపాటు ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారి చేరికలు





**మొదటిపేజీ తరువాయి...**

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్లో చేరిన నాయకులను పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ పేద ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశం ఉంటే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి సేవలు చేయాలని ఆయన పేర్కొన్నారు, అలాగే గత ప్రభుత్వాలను చూసినం కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పని పార్టీ పేదలకు న్యాయం రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఎలా పనిచేస్తుందో ఇప్పుడు కూడా అలా చేస్తుందని వచ్చే నాలుగైదు రోజులలో తూప్రాన్ నుండి రోడ్డు మార్గాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బయలుదేరుతాడు కాబట్టి ఆ రోజు తూప్రాన్ లో ఆపి స్వాగతం పలుకుతామని తెలిపారు, పేదలకు కష్టసుఖాలను తెలుసుకొని కార్యకర్తలను చూసుకుంటామని గత తొమ్మిది సంవత్సరాల నుంచి గజ్వేల్ నుంచి గెలిచి మాజీ ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ ఇప్పుడు గెలిచిన కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే బయటకు రాడు ప్రజలను కలవడు కాబట్టి ప్రజల వెంట ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను సర్పంచులను చూసుకునే రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతోని 6 గ్యారంటీలోని రెండు అమలు చేయడం జరిగిందని ఇక రెండు పార్లమెంట్ ఎన్నికల లోపు ఆ రెండు గ్యారెంటీలను కూడా అమలు చేస్తామని అలాగే తూప్రాన్ లో దేవుని భూములు, ఎఫ్ టి ఎల్ ల్యాండ్లు, ప్రభుత్వ భూములు, రకరకాల భూములను విచ్చలవిడిగా పేదలకు చెందవలసిన భూములను అన్యాక్రాంతమైతున్నాయని వాటిని కాపాడడం ఉద్దేశంతోనే గత నాలుగు రోజులు నుండి తూప్రాన్ మండలంలోని అన్ని గమనిస్తూ ప్రభుత్వ భూములను ఎఫ్ టి ఎల్ రోడ్లు నిర్మాణం చేసిన వాటిని తప్పకుండా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుందని మా పార్టీలోకి వచ్చేవారు భూ కబ్జా నాయకులు మాత్రం రావద్దు కాంగ్రెస్లో తావులేదు అలాంటి నాయకులు ఉంటే మా పార్టీలో నుంచి తక్షణమే తప్పిస్తామని కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ ఇంద్రమ్మ రాజ్యం తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని కోట్ల రూపాయలు విలువైన భూములను ఉన్నత స్థానంలో ఉన్న బడా నాయకుడు భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని వాటిని తక్షణమే ప్రభుత్వంలోకి ఆధీనంలోకి తీసుకొని ఎలాగైనా పేద ప్రజలకు చెందేలాగా చూస్తామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు,

## కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని...

# సీనియర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అన్నెబోయిని అశోక్ గౌడ్



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్/మిర్ దొడ్డి మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నేబోయిని అశోక్ గౌడ్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృాఎద్ధి పనులే ఉన్నాయని బి ఆర్ ఎస్ ప్రభుత్వం అభివృాఎద్ధి చేసినవమని గొప్పలు చెప్పడానికే పరిమితి అయిందని తెలంగాణా రాష్ట్రన్ని అప్పుల కుప్పగామార్చిన ఘనత బి ఆర్ ఎస్ పార్టీ దేననియన్నారు తొమ్మిదిన్నర ఏళ్లలో ఉద్యోగ నియామకాలు లేవు నిరుద్యోగ సమస్య నిర్మూలిచలేదు నియంతృాఎత్వ పాలనలో వారి కుటుంబం కోసం అస్తులు కుడబెట్టు కున్నరని రాష్ట్రనిఅప్పుల కుప్పగా మార్చిన ఘనత బి ఆర్ ఎస్ పార్టీ దేనని అన్నారు.సామాన్య ప్రజలకు ఏలాంటి మేలు జరుగలేదని ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పోరాడుతున్న ఏకైక నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ధ్యేయం ప్రజల సంక్షేమం కోసమే చేస్తుందని ఆయన అన్నారు.

# ఈటెలను కలిసిన సంగారెడ్డి బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ వులి మామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి నియోజకవర్గం బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ వులిమామిడి రాజు గారు తన అనుచరులతో వెళ్లి మర్యాద పూర్వకంగా మాజీ మంత్రి వర్యులు ఈటెల రాజేందర్ గారిని వారి నివాసంలో కలిసి రాబోవు పార్లమెంట్ ఎలక్షన్స్ లో బీజేపీ పార్టీ గెలవాడానికి పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రయత్నించాలని వారిని కోరడం జరిగింది. పార్లమెంటుకు సంబందించిన ఎంపీలను పదికి పైగా గెలుపించు కుందామని వారిని కోరడం జరిగింది. దీని కొరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు బాగా కృాఎషి చేసేలా చూడాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు పెరుమాండ్ల పవన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాకేష్ ఠాకూర్, బీజేపీ నాయకులు తాలెల్మ రమేష్, నల్ల సాయి కిరణ్ మరియు పీఎంర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# కుక్కునూరు పల్లి వాసవి క్లబ్ అధ్యక్షులుగా రాజు



కొండపాక మేజర్ న్యూస్ : కుక్కునూరు పల్లి మండల వాసవి క్లబ్ అధ్యక్షులుగా ఉప్ప ల రాజు ను ఎన్నుకున్నట్లు క్లబ్బు అతిథులు గంప శ్రీనివాస్ తెలిపారు కార్యదర్శిగా వేముల శివప్రసాద్ కోశాధికారి కాపర్తి రాజు లను నియమించినట్లు తెలిపారు అనంతరం మండల కేంద్రంలోని ఉమామహేశ్వర దేవాలయంలో ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు ముఖ్యఅతిథిగా గంప శ్రీనివాస్ ఇన్స్టాలేషన్ అధికారిగా భానూరి నరసింహుడు ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు కాసం నవీన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఉప్పలపాడురంగం వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గంగిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నూతన క్యాలండర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ ఖానాపూర్.కే గ్రామంలోని ఆదివారం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి స్వగృాఎహంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట జడ్పిటిసి నరసింహారెడ్డి ఎంపీపీ తనయుడు జలంధర్ సిర్గాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు సంజీవరావు పాటిల్ సర్పంచులు కృాఎష్ణారెడ్డి శ్రవణ్ గోపాల్ రెడ్డి యాకూబ్ ఎంపీటీసీ అంజయ్య నవతెలంగాణ దినపత్రిక విలేకర్ ప్రవీణ్ నాయకులు ప్రశాంత్ సాగర్ నాందేవ్ తదితరులు పాల్గొన్నారు

# గద్దర్ స్మృతివనాన్ని ఏర్పాటు చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** మరి ప్రభుత్వం ఈ విషయాన్ని రాద్ధాంతం చేయకుండా అనుమతులు ఇవ్వడమే కాకుండా, ఇక్కడ స్మృాఎతివనాన్ని నిర్మించాల్సిన బాధ్యత ఉందన్నారు. కౌన్సిలర్ కొల్లూరి భరత్ చేస్తున్న దీక్షకు మేం మద్దతగా ఉంటామని తెలిపారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ.. తెల్లాపూర్ ప్రజలు చాలా చైతన్యం కలిగిన వారన్నారు. పలు ఉద్యమాలు ఇక్కడి నుండే మొదలయ్యాయని గుర్తు చేశారు. ఇలాంటి చోట గద్దర్ విగ్రహాన్ని పెట్టాలని కొల్లూరి భరత్ తో పాటు పలువురు కౌన్సిలర్ లు ఏకగ్రీవంగా మద్దతు తెలుపడం హర్షనీయం అన్నారు. పాలకులు సోయితోటి ఈ విగ్రహానికి అనుమతినివ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా స్మృాఎతివనం ఏర్పాటుకు సిద్ధం కావాలని, లేకుంటే ఇక్కడ పెద్దఎత్తున మొదలయ్యే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణలో ఎందరో ద్రోహులకు విగ్రహాలు పెట్టారు. మరి తెలంగాణ కోసం తూటాలను తన శరీరంలో మోసిన గద్దర్ విగ్రహం పెట్టడానికి ఎందుకిన్ని అభ్యంతరాలని నిలదీశారు. ఈ సందర్భంగా గద్దర్ విగ్రహానికి అనుమతి రావడంతో ఆమరణ దీక్ష చేస్తున్న కౌన్సిలర్ కొల్లూరి భరత్ కు తెల్లాపూర్ మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య కొబ్బరి నీళ్లిచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అంబేద్కరైట్ జాతీయ నాయకులు జేబీ రాజు, గద్దర్ గళం ఛైర్మన్ కొల్లూరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కవి, రచయిత డా.పసునూరి రవీందర్, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడు, కుమార్ గౌడ్, చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి, రవి, వినయకళ, ప్రొ.నాగం కుమార స్వామి, ధనుంజయ్, కోటి లింగం, విజయ్, సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బందులో పాల్గొనాలని...

### సిఐటి యు జిల్లా కార్యదర్శి కమున్ని గోపాలస్వామి..



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్ : అక్బర్పేట్ భూపల్లిమండలంలో సీఐటీయూ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అథితిగా హాజరు అయిన సీఐటియు జిల్లా కార్యదర్శి కాముని గోఅలస్వామి మాట్లాడుతూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బందులో పాల్గొనాలని పిలుపునిచ్చారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి పది సంవత్సరములు పూర్తయింది ఆయన రైతాంగ కార్మిక వర్గ ప్రజా సమస్యలను పరిష్కరించలేదు దేశవ్యాప్తంగా కనీస వేతనం 26000 మరియు పెన్షన్ 10000 అందరికీ చెల్లించాలి నాలుగు లేబర్ కోడ్స్,రైతు మరియు విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలి. అసంఘటిత రంగ కార్మికులు రవాణా,హమాలీ కార్మికులకు వెల్ఫర్ బోర్డులో ఏర్పాటుచేయలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్ముడు విరమించాలని.రాజ్యాంగ వ్యవస్థలను కాశాయికరణ విరమించాలని అన్నారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ప్రతి కార్మికుడు నాది సమ్మె అని ఈ సమ్మెలో పాల్గొనాలని హమాలీ యజమానికి జనవరి 29 నుండి సమ్మె నోటీసులు ఇవ్వాలన్నారు ఫిబ్రవరి 1 నుండి ప్రతి గ్రామంలో ఫిబ్రవరి 16 వరకు ప్రచార, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.అనంతరం హమాలి కార్మిక సంగం మండల కమిటీని ఎన్నుకున్నారు.అధ్యకాహుడుగా కుమ్మరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా లింగంపేట ఎల్లయ్య19 మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జూకంటి రాజిరెడ్డి,నర్సుగారి ఎల్లం,నీల స్వామి,చెక్క స్వామి, ఎదురు బాలరాజు, కూతురు స్వామి ధర్మారం రాజు, పార బలపొచ య్య,ర్యకం దాసు,గువ్వలేగి రాజు, కుంటకొమ్ము నర్సింలు,కుమార స్వామి,కుమ్మరి ఎల్లయ్య, కుమార్, గొడుగు స్వామి,తిమ్మ స్వామి, తదితిర కార్మికులు పాల్గొన్నారు.

## కట్టెల కటింగ్ మిషన్‌ను ప్రారంభించిన ప్రముఖులు





న్యాల్కల్, మేజర్ న్యూస్: మండల పరిధిలోని చాల్కి చౌరస్తాలోని నూతన కట్టెల కటింగ్ మిషన్ ను ఆదివారం జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కట్టెల మిషన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాణిక్ రావు, భూపాల్ రెడ్డి, శ్రీ సాయిబాబా యజమాని అశోక్ యాదవ్ తదితరులను కట్టెల మిషన్ యజమాని ఖదీర్ సన్మానించి కృఎతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఖదీర్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్, మాజీ జెడ్పిటిసి చంద్రప్ప, భూమారెడ్డి, జనార్దన్ రెడ్డి, బస్వరాజ్ పాటిల్, గ్రయుద్దీన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

### హెచ్ఎంఎస్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని హెచ్ ఎం ఎస్ కార్మిక సంఘం పిలుపునిచ్చింది. ఆదివారం రోజున జిల్లా కేంద్రంలోని హెచ్ఎంఎస్ సిద్దిపేట జిల్లా బీడీ కార్మిక సంఘం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి (మిరుదొడ్డి అక్బర్ పేట భూంపల్లి తొగుట దుబ్బాక చిన్న కోడూర్ నంగునూర్ సిద్దిపేట) 7 మండలాల నుండి బీడీ కార్మికులు రైతు సంఘం కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వచ్చే నెల 16 నిర్వహించే దేశవ్యాప్త కార్మిక సమ్మె రైతాంగ బందును విజయవంతం చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు రక్షణగా ఉన్న చట్టాలను రద్దు చేస్తూ యజమాన్యాలకు ఉపయోగపడేలా నాలుగు కార్మిక చట్టాలుగా రూపొందించింది అన్నారు. ఈ చట్టాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా నిరసన తెలువుతామన్నారు. అదేవిధంగా ప్రతి కార్మికులకు గరిష్ట పెన్షన్ 10 వేల రూపాయలు ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రేషన్ షాపులలో 14 రకాల వస్తువులను ఉచితంగా అందివ్వాలని తెలిపారు. అనంతరం హెచ్ఎంఎస్ సిద్దిపేట జిల్లా బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఇధారి మల్లేశం మాట్లాడుతూ బీడీ కార్మికులకు బీడీ కార్మికులకు 41 జీవో ను రద్దుచేసి కార్మికులను చాలా ఇబ్బంది పెట్టడం జరుగుతుందని, 41 జీవో కు బదులుగా సరి సమానమైన కొత్త జీవోను తీసుకొచ్చి కార్మికులకు సరియైన వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు జి మధు, ప్రధాన కార్యదర్శి ఈదారి లక్ష్మణ్, నాయకులు రాములు, రమేష్, నగేష్, కృఎష్ణ, బోయిని నర్సింలు, కౌసల్య, లలిత, రాజేశ్వరి, అనిత, రామచంద్రం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిమల మల్లన్న జాతరలో

# ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొందిస్తాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఆదివారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం, జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, సుచరిత కొమరయ్య, యాదగిరి యాదవ్ శ్రీ సత్తయ్య రాజ్ కుమార్ నాగిరెడ్డి మోహన్ రెడ్డి రాజిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గరిడేగామ్ గ్రామంలో కాంగ్రెస్

## పార్టీ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల్ గరిడేగమ్ గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ.చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా వారి సమక్షంలో స్థానిక సర్పంచ్ బాబురావ్ పాటిల్ ఆధ్వర్యంలో తన 200 మంది అనుచరులతో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ లో కలవడం జరిగింది వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# క్రీడలు జీవితంలో భాగం కావాలి

**ముత్తంగిలో ఘనంగా ప్రారంభమైన సంగారెడ్డి జిల్లా సీనియర్ పురుషుల కబడ్డీ రెసిడెన్షియల్ కోచింగ్ క్యాంప్.**

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి







పటాన్ చెరు మేజర్ న్యూస్ ; ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుపై కనబరిచిన శ్రద్ధ క్రీడలపై కనబరచడం లేదని, జీవితంలో క్రీడలు భాగం కావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అభిలాషించారు. శనివారం సాయంత్రం మండలం ముత్తంగి గ్రామంలో సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు గౌతం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంగారెడ్డి జిల్లా సీనియర్ పురుషుల కబడ్డీ రెసిడెన్షియల్ కోచింగ్ క్యాంప్ ను కబడ్డీ జాతీయ క్రీడాకారుడు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. స్వతహాగా క్రీడాకారుడైన తాను కబడ్డీ క్రీడను ఎంతగానో ఆస్వాదిస్తానని తెలిపారు. తనకు ఇష్టమైన క్రీడల్లో కబడ్డీ ఎల్లప్పుడు మొదటి స్థానంలో ఉంటుందని తెలిపారు. ముత్తంగిలో జిల్లాస్థాయి రెసిడెన్షియల్ కోచింగ్ క్యాంప్ ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపేందర్, కబడ్డీ సంఘం జిల్లా కార్యదర్శి ఎల్లయ్య, ఉప సర్పంచ్ రంగారెడ్డి, స్థానిక నాయకులు, కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

**-వాహనదారులకు అల్లాదుర్గం ఎస్సై హెచ్చరిక.**



అల్లాదుర్గం,మేజర్ న్యూస్: ప్రధాన రహదారుల్లో జరిగే రోడ్డు ప్రమాదాలకు అతి వేగం, మద్యం మత్తే ప్రధాన కారణాలని పలు సందర్భాల్లో వెల్లడైందని అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వాహనాదారులకు అవగాహన కల్పించేందుకు స్పెషల్డ్రైవ్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బండితో రోడ్డు పైకి వచ్చే ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొంత మంది వాహనదారులు నెంబర్ ప్లేట్ లేకుండా తిరగడంతో పాటు త్రిబుల్ రైడింగ్ చేస్తున్నారని అన్నారు. అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మరి కొంత తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తున్నట్లు తన దృూఎష్టికి వచ్చిందని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చిల్వెర, గడిపెద్దాపూర్, ముస్లాపూర్, కాయిదంపల్లి గ్రామస్తులు తక్కువ దూరం కోసమని రాంగ్ రూట్లో వస్తున్నారని.. అలా వెళ్తే ఎదురుగా వేగంగా వచ్చే వాహనాలతో ప్రమాదాలు జరుగుతాయని చెప్పారు. దూరం ఎక్కువ అయినా కరెక్టు రూట్లోనే వెళ్లాలని సూచించారు. రోడ్డపై నిబంధనల్ని పాటిస్తేనే సురక్షితంగా ఇళ్లకు చేరుతామని ప్రతీ ఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు.

# షెడ్డుల్లో అనాసక్తి..రోడ్లపైనే ఆసక్తి..

**-నిరుపయోగంగా మారిన వారసంతా షెడ్లు**
**- షెడ్ల నిర్మాణంపై పలువురి కూరగాయల విక్రయస్తుల విమర్శలు**



బెజ్జంకి,సూర్యన్యూస్: గతంలో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద రోడ్లపై నిర్వహించిన వారసంత వల్ల వాహనదారులు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఇబ్బందులను నివారించాలనే సదుద్దేశ్యంతో పశువుల వారసంత వద్ద సకల వసతులతో రూ.లక్షలు వెచ్చించి కూరగాయల విక్రయానికి వారసంత షెడ్ల నిర్మాణం చేపట్టి ఏడాది క్రితం ప్రారంభించారు.ప్రారంభంలో కూరగాయల విక్రయస్తులు షెడ్లను సాఫీగా వినియోగించుకున్న..కాలక్రమేణ క్రమక్రమంగా అనాసక్తి చూపుతున్నారు.దీంతో రోడ్డుకిరువైపుల దుకాణాలు ఏర్పాటుచేసుకుని కూరగాయల విక్రయించడానికి ఆసక్తి చూపుతుండడంతో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన షెడ్లు నిరుపయోగంగా మారాయి.షెడ్లలో కూరగాయల విక్రయించడానికి రైతులు ససేమిరా అంటుండడంతో షెడ్ల నిర్మాణంపై విమర్శలు వినిపిస్తున్నాయి.షెడ్ల నిర్మాణంలో వ్యాపారస్తులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా షెడ్ల నిర్మాణం చేపట్టారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా లక్షలు వెచ్చించి నిర్మించిన షెడ్లు నిరుపయోగంగా మారకుండా సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



# విగ్రాం రామా గౌడ్‌కు ఘన నివాళులు



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతా పారిశ్రామిక సంస్థ మాజీ చైర్మన్ దివంగత విగ్రా0 రామా గౌడ్ రెండవ వర్ధంతి సందర్భంగా ఆదివారం పెద్ద శంకరంపేటలో ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు... ఈ సందర్భంగా ఎంపీపీ జంగం శ్రీనివాస్ .. సర్పంచ్ అలుగుల సత్యనారాయణ. మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విగ్రా 0. వేణుగోపాల్ గౌడ్ లు మాట్లాడుతూ దాదావు 30 సంవత్సరాలు రాజకీయ జీవితంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమనీ పేర్కొన్నారు.. ఆయన ఏ పదవి చేపట్టిన ఆ పదవికి ఎంతో వన్నె తెచ్చారని గుర్తు చేసుకున్నారు.. వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగిన నేతగా ఆయన సేవలను కొనియాడారు.. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్.. ఎంపిటిసి వీణసుభాష్ గౌడ్ .. దాదిగారి గంగాధర్.. సురేష్ గౌడ్ బక్కారెడ్డి సాయిరెడ్డి.. అనిల్.. సూర్య ప్రకాష్ రజినీకాంత్ రాజు గౌడ్ రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

# ఐలాపూర్ మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవంలో శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. అమ్మవారి కృూఎపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, గ్రామ సర్పంచ్ మల్లేష్, సీనియర్ నాయకులు పట్నం రాజు, మాణిక్ యాదవ్, శ్రీకాంత్, గ్రామ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరిన వివిధ పార్టీల నాయకులు



కొండపాక మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో శనివారం సాయంత్రం వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు దుద్దెడ గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్ 150 మందితో కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగారావు మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీనియర్ నాయకులు మండల యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అంగ రంగ వైభవంగా హైబిజ్ టీవీ రియాల్టీ అవార్డ్స్ -2024 ప్రధానోత్సవ వేడుక

- మహా సిమెంట్ సమర్పణలో హైబిజ్ రియాల్టీ అవార్డ్స్-2024 మొదటి ఎడిషన్ వేడుకలు
- ముఖ్య అతిధిగా తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డా. వకుళభరణం కృష్ణ మోహన్ రావు పాల్గొని విజేతలకు అవార్డులను ప్రధానం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: రియాల్టీ రంగంలో అభివృాఎద్ధికి కృాఎషి చేస్తున్న విజేతలకు హైబిజ్ రియాల్టీ అవార్డ్స్-2024 మొదటి ఎడిషన్ అవార్డులను ప్రధానం చేసారు. అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా శ్రీ జి రామ్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి,క్రెడాయ్ వి.రాజశేఖర రెడ్డి,హైదరాబాద్ ప్రెసిడెంట్,క్రెడాయ్ , శ్రీ విజయ్ వర్ధన్ రావు, సీనియర్ ప్రెసిడెంట్ మార్కెటింగ్, మహా సిమెంట్ , జై ప్రకాష్ బాబు డి, ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, రీజనల్ మేనేజర్ , సి.ఫణీంద్ర రెడ్డి , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, నాగార్జున సిమెంట్ ,వి.నరసింహ రెడ్డి, డైరెక్టర్, వీర ఆర్ఎంసీ. అరవింద్ విమల్,మేనేజింగ్ డైరెక్టర్,ఫార్చ్యూన్ ఆర్ట్ లెడ్ లైటింగ్ , జైదేవ్ మీలా,మేనేజింగ్ డైరెక్టర్,సుధాకర్ గ్రూప్ తో పాటు ఎం.రాజ్గోపాల్,మేనేజింగ్ డైరెక్టర్, హైబిజ్ టీవి , తెలుగు నౌ, డా.జె సంధ్య రాణి, సి.ఈ.వో, హైబిజ్ టీవీ తెలుగు నౌ పాల్గొని వివిధ విభాగాలలో విజేతలకు అవార్డులను అందజేసారు. తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ వకుళభరణం కృాఎష్ణ మోహన్ రావు మాట్లాడుతూ.. దేశం లోనే తెలంగాణ రాష్ట్రం మౌలిక వసతుల కల్పనలో రెండవ స్థానం సంపాదించుకుంది, హైబిజ్ టీవీ ద్వారా రియాల్టీ రంగం లో 30 మంది దిగ్గజాలకు అవార్డుల అందించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది, అందరికి అందుబాటులో సరసమైన ధరలకే ఇళ్లను అందించే వైవు గా పరిశ్రమ కృాఎషి చేయాలనీ ఆశిస్తున్నాను అని అన్నారు కార్యక్రమంలో భాగంగా లెజెండ్ అవార్డు విన్నర్, సినీ ప్రముఖులు, జయభేరి గ్రూప్ చైర్మన్ మురళి మోహన్ గారు మాట్లాడుతూ – ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టుకోవాలనే కల ఉంటుంది ఆ కాలనీ నెరవేర్చేది ఈ రియల్ ఎస్టేట్ రంగం,ఈ రంగం లో ధరలో పోటీ ఉండకూడదు నాణ్యతలో ఉండాలి,అది అందరికి మంచిది అని అయన అన్నారు. మహా సిమెంట్తో కలిసి హైబిజ్ టివి రియాల్టీ అవార్డ్స -2024 అవార్డును ప్రారంభించింది. ఈ ఈవెంట్ కు టైటిల్ స్పాన్సర్ గా మహా సిమెంట్స్ వ్యవహరిస్తోంది. అలాగే వీర కాంక్రీట్ , ఎల్.ఐ.సి హౌసింగ్ ఫైనాన్స్, నాగార్జున టి.ఎం.టి, ఫార్చ్యూన్ ఆర్ట్ లీడ్ లైటింగ్స్,సుధాకర్ పైప్స్ ఫిట్టింగ్స్, బెల్జిన్ వైర్స్ కేబుల్స్ , పెట్ హోమ్ ఆటోమేషన్, అభిమన్య డోర్స్, పవర్ టెక్ ట్రాన్స్ఫార్మర్స్ మరియు టఫ్ స్టోన్స్ బ్లాక్స్ పెవర్స్ తమ సహకారాన్ని అందించారు. రియాల్టీ రంగంలోని ప్రముఖుల సహకారంతో పాటు తెలంగాణ ప్రభుత్వం నుండి సానుకూల స్పందన లభించింది. అలాగే గత కొన్ని సంవత్సరాలుగా అన్ని రంగాలను ప్రోత్సహిస్తూ హైబిజ్ టీవి అవార్డులను అందిస్తోంది. నిష్పక్షపాతంగా మరియు పారదర్శకంగా విజేతలను ఎంపిక చేస్తుంది. మీడియా, ఉమెన్ లీడర్షిప్, హెల్త్ కేర్, ఎడ్యుకేషన్ ఫుడ్ తో పాటు వినూత్నంగా టీ ఛాంఫియన్ షిప్ , ఐస్క్రీమ్ ఛాలెంజ్ అవార్డులను అందించాము

# గుర్తుతెలియని కాలిన మృతదేహం లభ్యం

## ఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసిపి రవిందర్, సీఐ కె సీతారాం



జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్లోని వికలాంగుల కాలని నుంచి కౌకూర్ వెళ్లె దారిలో గుర్తు తెలియని పూర్తిగా కాలిన శవం లభ్యమైంది. ఆదివారం ఉదయం అటువైపు వెళ్తున్న కొందరు చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలాన్ని కుషాయిగూడ ఏసిపి రవిందర్, సీఐ కె సీతారాంతో కలిసి పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం... బాలాజీనగర్ వికలాంగుల కాలని నుంచి కౌకూర్ వెళ్లే దారి పూర్తిగా నిర్మాణుష్యప్రాంతంగా ఉంది. గుర్తు తెలియని దుండగులు సుమారు 30 నుంచి 35 ఏళ్లు ఉన్న ఓవ్యక్తిని వేరే ప్రాంతంలో హత్య చేసి ఈప్రాంతానికి తిసుకవచ్చి పెట్రోల్ పోసి పూర్తిగా తగలబెట్టారు. క్లూస్ టీం ఆధారంగా ఆధారాలు సేకరించి నిందితులను పట్టుకుంటామని ఎసిపి రవిందర్ తెలిపారు. నిందితులను పట్టుకు నేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైన ఎవరైన అదృశ్య మైన వ్యక్తులు ఉంటే జవహర్నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# సాంబశివరావు సంస్మరణ సభవిచ్చేసి నివాళులు అర్పించిన కామ్రేడ్ డాక్టర్ నారాయణ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా అధ్వర్యంలో మేధావి , విద్యావేత్త, ఉపాధ్యాయ సంఘం నాయకులు (ఎస్టియు) కామ్రేడ్ నవులూరి సాంబశివరావు సంస్మరణ సభ ఆదివారం ప్రగతి నగర్లో సుందరయ్య భవన్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ డాక్టర్ నారాయణ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాంభశివరావు విద్యావేత్త, మేధావి, అని కొనియాడారు. ఆయన వుట్టుక నీది , చావు నీది బ్రతుకంతా ప్రజలది అనట్లు బ్రతికారని అన్నారు. అనంతరం సీపీఐ బాచుపల్లి మండల సమితి అధ్వర్యంలో కామ్రేడ్ డాక్టర్ నారాయణకి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, ఆశి. యాదయ్య , జన విజ్ఞాన వేదిక నాయకులు చారి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బాలుపీరు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, తన స్నేహితులు, అభిమానులు, సానుభూతి పరులు సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు .




రాగా ఫైన్ ఆర్ట్స్ అకాడెమీ/ఇమాయం ఆర్ట్స ఆఫ్ మ్యూజిక్ సంయుక్త ఆధ్వర్యం లో టెన్త్ ఈవెంట్ నిర్వహించారు.రాగా నాట్య అవార్డు – 2024 ప్రదానం చేశారు.ఆదివారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటలవరకు చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లో ఈ వేడుక జరిగింది. .సప్తస్వర మ్యూజికల్స్ ప్రెసిడెంట్ బీ ఎస్ చక్రవర్తి చే సినీ గీతాలు అలరించాయి. .ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ – జన సేన పార్టీ ఎన్.చంద్ర మౌళి రామి శెట్టి శంకర్ ఎస్ హేమ ప్రసాద్ ఏ.టి.శంకర్ రామన్ అతిధులుగా పాల్గొన్నారు రాగా ఫైన్ ఆర్ట్స అకాడెమీ డైరెక్టర్ నాట్య గురు సింగర్ రంజని ఈ వేడుక నిర్వహించారు. **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ లోని బాచుపల్లి నందు జరిగిన గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ తల్లిదండ్రులు ఫలితాల కోసం పిల్లలను ఒత్తిడికి గురి చేయకుండా వారిలో దాగివున్న టాలెంటును ప్రోత్సహించి పిల్లలు చదువుతోపాటు వారికి ఇష్టమైన విభాగంలో రాణించే విధంగా ప్రోత్సహిస్తే ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యార్థిగానే రూపొందవచ్చున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృాఎతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దర్శన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర వ్యక్తిత్వం కల్గిన మనిషిగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అసమానమైనది

## శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే.. వారికి విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణను, సామాజిక విలువలను ఒంటబట్టించి సమగ్ర వ్యక్తిత్వం కల్గిన మనిషిగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృాఎషి అసమాన మైనదని శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మల్లంపేట్ కేవిఆర్ వ్యాలీలో నూతనంగా ఏర్పాటు చేసిన జాయ్ కిడ్స్ ప్లే స్కూల్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, ప్లే స్కూల్ నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం : ప్రతాప్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృాఎషి చేస్తామని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ తెలిపారు. ఆదివారం 132 జీడిమెట్ల డివిజన్ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ సొసైటీ (ఈస్ట్ ) సభ్యులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ వెంకటేశ్వర కాలనీ (ఈస్ట్) లో గతంలో వేసిన యుజిడి లైన్ అస్తవ్యస్తంగా తయారై, డ్రైనేజీ లైన్ జామ్ అయి, మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తున్నదని, ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొత్త యూజీడి లైన్ ను వేసి, స్థానిక ప్రజల కష్టాలను తీర్చాలని వినతి పత్రాన్ని అందజేసారు. ప్రతాప్ వెంటనే స్పందించి హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్బి జనరల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డికు ఫోన్ చేసి, పరిస్థితిని వివరించి, యుద్ధ ప్రాతిపదికన పాత యూజీడీ లైన్ ను మార్చి, కొత్తగా 1 ఫీట్ యూజీడి లైను వేయించి, కాలనీవాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. త్వరలోనే ప్రతిపాదనలు తయారుచేసి, కొత్త యూజీడీ లైన్ వేయిస్తామని శ్రీధర్ రెడ్డిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ (ఈస్ట్) వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు



కె. వేణుగోపాలస్వామి, ఉపాధ్యక్షులు సి.సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి మహేశ్వర్, సంయుక్త కార్యదర్శి యం.రామ్మోహన్, కోశాధికారి ఏవియన్. మూర్తి, కాలనీవాసులు పద్మ దేశ్ముఖ, కరిముల్లా, శంకర్, నరసింహ, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన యువ నాయకుడు పవన్, వెంకట్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::ఐఎస్ సదన్ డివిజన్ లోని వినయ్ నగర్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో యువ నాయకులు దర్శనం పవన్,వెంకట్ రుద్రరం సమక్షంలో వందలాది యువకులు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కిందిస్థాయి నుంచి పెద్ద స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరు కృషి చేసి ఎంపీలను గలిపిచుకొని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి ని చెయ్యాలని కార్యకర్తలను సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ పాతబస్తీలో ఎంఐఎం పార్టీ కి మేనిఫెస్టో లేకుండా కేవలం ఓట్ల గురించి అధికారం గురించి మాత్రమే పార్టీ నడుపుతున్నారు. బీజేపీ పార్టీ హిందుత్వం గురించి మాత్రమే మాట్లాడుతూ పాతబస్తీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికి చేరే విధంగా కృ ఎషి చేయాలన్నారు. అదేవిధంగా నిత్యం ప్రజలతో ఉంటూ నియోజకవర్గం మరియు డివిజన్ లో ఉన్న సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం అయ్యే విధంగా పార్టీ ఎల్లవేళలా ప్రజలకు సహకరిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# హెచ్ఎంటీలో గుండె జబ్బులకు హెూమియోపతి వైద్యంపై అవగాహన సదస్సు

## ఘనంగా వేణి భూషణ్ స్మారకోపన్యాసం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్.ఎం. ఎ.టి ) ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం వేణిభూషన్ స్మారకోపన్యాసం నిర్వహించారు. పూర్వ హోమియోపతి అదనపు సంచాలకులు , హెచ్.ఎం. ఎ.టి గౌరవ సలహాదారు డా. శివశంకర్ కూనపరెడ్డి అందించిన సహకారంతో ఈ కార్యక్రమాన్ని హెచ్.ఎం. ఎ.టి. అధ్యక్షులు డా. కె. గోపాలకృ్ఎష్ణ స్వాగతోపన్యాసం చేయగా ప్రధాన కార్యదర్శి డా. జి. దుర్గాప్రసాద్ రావు అసోసియేషన్ ఆధ్వర్యంలో డా. సి.ఎల్ మోడీ చారిటబుల్ డిస్పెన్సరీ ద్వారా అందిస్తున్న ఉచిత వైద్య సేవలు , స్పెషాలిటీ క్లినిక్స్ మరియు ఇతర కార్యక్రమాల గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డా. నవీన్ పవాస్కర్ ( జిమ్స్ హెల్త్ కేర్ డైరెక్టర్ ) 'గుండె జబ్బుల చికిత్స లో హోమియోపతి వైద్యం పరిధి' అనే అంశంపై మాట్లాడారు. అనంతరం హోమియో వైద్య మార్గదర్శకుడు డా. సి. హెరింగ్ పేర తెలంగాణ లోని అన్ని హోమియోపతి వైద్య కళాశాలల ఆర్గనాన్ ఫిలాసఫీ ప్రొఫెసర్ల కు తెలంగాణ ఆయుష్ ( హోమియో ) అదనపు సంచాలకులు మరియు జె యస్.పి.యస్ ప్రభుత్వ హోమియో కళాశాల ప్రిన్సిపాల్ , ప్రొఫెసర్ డా. యన్. లింగరాజు గౌరవ అతిథిగా విచ్చేసి అవార్డులు ప్రదానం చేసారు. సీనియర్ వైద్యుడు డా. మహేష్ పగడాల ఇటీవల దుబాయ్ లో జరిగిన అంతర్ జాతీయ ఆయుష్ కాన్ఫరెన్స్ ముఖ్య విశేషాలను తెలియజేశారు. హెచ్. ఎం. ఎ.టి గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ డా. మధు వారణాశి వచ్చే నెల హైదరాబాద్ లో నిర్వహిస్తున్న హోమియోపతి జాతీయ సదస్సు వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమానికి హెచ్. ఎం . ఎ.టి. గవర్నింగ్ సభ్యులు, నగరానికి చెందిన హోమియో వైద్యులు , కళాశాలల ప్రిన్సిపాల్ మరియు వైద్య విద్యార్థులు హాజరయినారు

# సిసి రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : స్థానికంగా చేపడుతున్న పలు అభివృ్ఎద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, నిర్దిష్ట సమయంలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని శంబీపూర్ కృ్ఎష్ణ పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ బౌరంపెట్ 20వ వార్డు ఇందిరమ్మ కాలనీలో రూ. 38 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసి రోడ్డు నిర్మాణ పనులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా నిరంతరం కృ్ఎషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మురళి యాదవ్, నాయకులు శ్యామ్, బాబు, లక్ష్మణ, దిలీప్, పార్వతి, గోపి, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ 'సంక్రాంతి స్వర్ణ నంది' పురస్కారాలు ప్రదానం




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో 12గంటల పాటు సంక్రాంతిని పురస్కరించుకుని సంబరాలు నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షులు లలితారావు ,కేవీరమణారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 18మంది నాట్యగురువులు ఆధ్వర్యంలో వారి శిష్యబృందం ప్రద ర్శించిన సంప్రదాయ,జానపద కళారూపాలు విశేషంగా అలరించాయి. 9మంది మ్యూజిక్ సంస్థల ప్రతినిధులను, 18మంది నాట్యగురువులను ఘనంగా సత్కరించారు. ఆర్. కుమార్,కే. ్ సుజాత,డా. ఎం . సత్యవేణు శర్మ,చకిలం స్వప్నశ్రీనివాస్,స్వప్నలు అతిథులుగా పాల్గొన్నారు. ప్రముఖ సినీనటుడు,రాజకీయనాయకుడు బాబూమోహన్ ముఖ్యఅతిగా హాజరయ్యారు. బాలలను,నృత్యసంగీత గురువులకు,'సంక్రాంతి స్వర్ణ నందిపురస్కారాలను'ప్రదానం చేసారు. సత్కరించి అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, స్థానికంగా ఎలాంటి సమస్యలు నెలకొన్న పరిష్కరించేందుకు నిరంతరం కృ్ఎషి చేస్తామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను పరిష్కరించాలని కోరగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సానుకూలంగా స్పందించారు.



# 'మనిసి' ఓ బ్రాండ్!



ముషీరాబాద్,మేజర్న్యూస్ః అసలైన మనిషి ఈ యాంత్రిక కార్పొరేట్ ప్రపంచంలో దొరకడం లేదని కవి ఆర్ద్ర సికింద్రాబాద్ పేర్కొన్నారు. ఆయన మాటల్లోనే...'మనసు సాఫ్ట్వేర్ రంగల ప్రపంచం. .ప్రాజెక్ట్స్ పూర్తిచేసి నీలి అద్దాల మేడ దిగాక ఆర్గాని క్ఫుడ్కోసం కళ్ళు దాబాల వెంట పరుగులు పెడ్తాయి .బహు ళజాతికంపె నీలకు కాలం దాసోహమ య్యాక మనిషి.. ప్రేమ.. విలు వలు అపురూపమై నాయి .అన్నింటికీ కొత్త నిర్వచనాలు వచ్చాక'మనిషి' అరుదైన బ్రాండ్ అయిపో యాడు. దొరికేది కంప్యూట ర్హార్ట్స్.. అసలైన' మనిషి' ఏ సూపర్ మార్కెట్లోనూ దొరకడం లేదు..ఎన్ని డాలర్లైనా ఇస్తాం ప్లీజ్ ..ఈ బ్రాండ్ దొరికితే చెప్పండి. .కొనుక్కుంటాం!!"–'ఆర్ద్ర'

# విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : చెట్ల కొమ్మల ట్రిమ్మింగ్ పని వలన, మా విల్లాస్ ఫీడర్లో నేడు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, అలాగే ఏస్ ఎల్ జీ ఫీడర్లో 2:30 గంటల నుండి 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు బాచుపల్లి విద్యుత్ శాఖ అధికారులు ఏఈ శాంతకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# తూప్రాన్ మున్సిపల్ చైర్మన్‌ను గద్దె దించడమే లక్ష్యం

## : మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ లోని పదిమంది కౌన్సిలర్లు ఏకమై మున్సిపల్ చైర్మన్ గద్దె దించడమే తమ లక్ష్యమని మున్సిపల్ వైస్ చైర్మన్ నదాల శ్రీనివాస్ స్పష్టం చేశారు. తూప్రాన్ మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే పార్టీలకు వ్యతిరేకంగా 10 మంది కౌన్సిలర్లము కలిసి చైర్మెన్ అవినీతి,అక్రమాలకు వ్యతిరేకంగా అవిశ్వాసం పెట్టడానికి సిద్ధమైనట్లు తెలిపారు .పదవులు, ప్రభుత్వాలు ఉంటాయి పోతాయి. కానీ ప్రభుత్వం మారింది ఎక్కడ పనులు అక్కడే ఉన్నాయి కాబట్టి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారంతోనే తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకోవాలని ఉద్దేశంతోనే మున్సిపల్ చైర్మన్ ను మార్చాలని పదిమంది ఏకమైనట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాసు తెలిపారు, ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలువుతూ తూప్రాన్ లోని ఏర్పాటుచేసిన సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిలర్ భగవాన్ రెడ్డి మాట్లాడుతూ ఈ పార్టీ ఆ పార్టీ తేడా లేకుండా కౌన్సిలర్ కలిసి తూప్రాన్ అభివృద్ధి చేసుకోవాలని ఉద్దేశంతోనే నర్సారెడ్డి సహకారంతోని ముందుకు పోతున్నాం కాంగ్రెస్ పార్టీ కూడా మేము ఎక్కడ తప్పులు చేయలేదు ఎక్కడ నైనా తప్పులు చేస్తే వాటికి సిద్ధం గత ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకులుగా ఉంటూ ఎక్కడ కూడా భూకబ్జాలు గాని పాల్పడలేదని తెలిపారు. శిఖం భూమి కబ్జా విషయం అనేది అధికారులే చూసుకుంటారని తెలిపారు. మరో కౌన్సిలర్ పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా జ్యోతి మాట్లాడుతూ తనపై వచ్చిన భూకబ్జా ఆరోపణలు అవాస్తవమని,అది పట్టా భూమా, వక్ఫ్ భూమా అని నిర్ణయించాల్సింది. ప్రభుత్వ అధికారులని, తెలిపారు. మున్సిపల్ పాలకవర్గంలో ఇద్దరం కాంగ్రెస్ కౌన్సిలర్లమే ఉండేవాళ్లం ఇప్పుడు మాకు బలం పెరిగింది మా దగ్గరికి మిగతా కౌన్సిలర్ కూడా వచ్చారు కాబట్టి మాట్లాడక తప్పదు కాబట్టి తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకునే లక్ష్యంతోనే మున్సిపల్ చైర్మన్ ను మార్చవలసి వస్తుందని పేర్కొన్నారు. చైర్మన్ పై అవిశ్వాసం పెట్టడానికి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని కోరితే సహకరించడానికి సుముఖత వ్యక్తం చేశారని ఆయన సహకారంతోనే ముందుకు పోతున్నామని తెలిపారు. నర్సారెడ్డి తోనే తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతోనే పదిమందికి కౌన్సిలర్లము కలిసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు,

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ తో పాటు , కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, నారాయణ గుప్తా, రవీందర్ గుప్తా ,శ్రీశైలం గౌడ్, రాజు, కుమ్మరి రఘుపతి, మామిళ్ళ కృష్ణ, నర్సోజి, తదితరులు పాల్గొన్నారు,

# వివాహ వేడుకల్లో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల్ గ్రామనీకి చెందిన బాబు కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారికి శాలువా తో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి మాజీ పిఏసిఎస్ చైర్మన్ మనోజ్ పటేల్ శ్రీనివాస్ రెడ్డి భూమా రెడ్డి నర్సిములు బాబు జానీ పటేల్ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.రాజు ఆకాష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వుల్లూరు బండ జాతర ఉత్సవ కమిటి ఎన్నిక

## – కమిటి చైర్మన్ గా వుల్లూర్ కనకయ్య గౌడ్ ను నియమించిన రాష్ట్ర ప్రభుత్వం



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: మండల పరిధిలోని వుల్లూర్ గ్రామంలోని స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం లో ప్రతీ సంవత్సరం మాఘ మాసంలో జరిగే జాతర సందర్భంగా ఉత్సవ కమిటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కమిటి చైర్మన్ గా గ్రామానికి చెందిన వుల్లూరి కనకయ్య గౌడ్ ను నియమించగా ఆయనతో పాటు, ఆరుగురు డైరెక్టర్ లుగా ఒగ్గు యాదగిరి, ఐరేని దేవి రెడ్డి, ఎర్వ రాములు, గొడుగు రవి, పెద్ద కర్రే కిష్టయ్య, వడాల కనకయ్య లను నియమించారు. ఈ మేరకు వారు ఆదివారం సిద్దిపేటలో సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కనకయ్య గౌడ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 9 నుండి 13 వరకు జరిగే వుల్లూర్ బండ జాతరకు ప్రజలకు అన్ని సౌకర్యాలు అందజేస్తామని అని, దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో దేవస్థానంకు సిద్దిపేట లో ముందంజలో ఉండే విధంగా అని రకాల సహాయ సహకారాలు అందిస్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, మండల అధ్యక్షుడు కుమ్మరి రాములు, గుర్రం అంజిరెడ్డి, రాజ్ బహదూర్ రెడ్డి,వహబ్,అజ్మత్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కరణాల రామస్వామి, ఐరేని రాజిరెడ్డి, గొడుగు శీను, యూత్ మండల అధ్యక్షుడు శివప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఆదివారం నాగల్ గిద్ద మండల్ మోర్గి మోడల్ స్కూల్ మరియు సిర్గాపూర్ కస్తూర్బా స్కూల్ ను సందర్శించిన ఎమ్మెల్యే డా.పట్లోళ్ళ సంజీవ రెడ్డి విద్యార్థులకు సౌకర్యాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకోని హాస్టల్ వసతి పాఠశాలలో సదుపాయాలు ఏ మేరకు పనిచేస్తున్నాయో అధ్యాపకు బృందాన్ని విద్యార్థిని విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే చెప్పాలని అవి తీర్చిదిద్దామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు మాణిక్ రావ్ పటేల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి సంజీవ్ పటేల్ నారాయణ జదవ్ సర్పంచ్ లు అనిత గుండె రావు పాటిల్ అశోక్ సచిన్ పాటిల్ గడ్డే అమ్రేష్ బసవరాజ్ అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# వనంపల్లిలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



ఝరాసంగం,మేజర్ న్యూస్: ఝరాసంగం మండలంలోని వనంపల్లి లో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ రసవత్తరంగా ముగిసింది. వనంపల్లికి చెందిన ఫ్రెండ్స్ క్రికెట్ ఆధ్వర్యంలో గత 15 రోజులుగా ఇక్కడ టోర్నమెంట్ కొనసాగుతుంది. ఈ టోర్నమెంట్లో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన నలభై జట్లు పాల్గొనగా ఆదివారం సెమి ఫైనల్, ఫైనల్ నిర్వహించారు. ఇందులో ఫైనల్లో రుక్మాపూర్ తండా, సిద్దాపూర్ జట్లు తలపడగా రుక్మాపూర్ తండా జట్టు విజయం సాధించి విన్నర్ గా నిల్వగా సిద్దాపూర్ జట్టు రన్నరుగా నిలిచింది. విన్నర్,రన్నర్ జట్లకు నగదు తో పాటు కప్పును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇస్మాయిల్, నాయకులు ఈశ్వరప్ప,నవీన్ శివన్న, ఎం.శ్రీకాంత్, హైమద్, పవన్, వినయ్,ఇర్మియా, ప్రదీప్, రాజు, సుభాష్ ,విట్టల్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.